ప్రజాశక్తి
శుక్రవారం 8 నవంబరు 2024
5
శ్రీకాకుళం

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరి కృషి అవసరమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. నగరంలోని జిల్లాపరిషత్ రోడ్డులో బాల కార్మికులను గుర్తించేందుకు వీలుగా పలు షాపులను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు సహకరించాలని షాపుల యజమానులను కోరారు. చట్టరీత్యా బాలలను పనిలోకి తీసుకోవద్దని హెచ్చరించారు. బడిలో పాఠాలు నేర్చుకుని విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సి వారిని పనిలోకి పంపడం, పనిలో చేర్చుకోవడం నేరమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్మికశాఖ అధికారి శ్రీనివాసరావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, అధ్యాపకులు, న్యాయవాది జి.ఇందిరా ప్రసాద్ పాల్గొన్నారు.

శ్రమజీవుల గళమై...

- పారిశ్రామిక కార్మికుల పోరాటాల్లో సిపిఎం
- వేతన ఒప్పందాల అమలుకు అలుపెరగని పోరు
- స్కీమ్‌వర్కర్ల సమస్యలపై పోరాటం

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

పారిశ్రామిక కార్మికులు, స్కీమ్‌వర్కర్లు తమ సమస్యలపై సాగిస్తున్న పోరాటాల్లో సిపిఎం ముందుపీఠిన నిలబడింది. వేతన ఒప్పందాలను అమలు చేయకుండా మొండికేసిన యాజమాన్యాలు దిగొచ్చేలా చేయడంలో తనవంతు పాత్ర పోషించింది. పరిశ్రమల నుంచి అన్యాయంగా తొలగించిన కార్మికులను తిరిగి పనుల్లో తీసుకునేలా చేసేందుకు అనేక ఆందోళనలు చేపట్టింది. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు చేర్చడంలో అహర్నిశలు శ్రమిస్తున్న స్కీమ్‌వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, రెగ్యులరైజ్, కనీస వేతనాలు చెల్లించాలంటూ గొంతెత్తింది. ఈనెల 9, 10 తేదీల్లో పలాసలో సిపిఎం 18వ జిల్లా మహాసభల నేపథ్యంలో పారిశ్రామిక కార్మికులు, స్కీమ్‌వర్కర్ల సమస్యలపై సిపిఎం సాగించిన పోరాటాలపై ప్రత్యేక కథనం.

రణస్థలం మండలం శ్యామ్‌పిస్టన్స్ ప్లాంట్-2లో 30 ఏళ్లు పూర్తయిన కార్మికులను తొలగించేందుకు యాజమాన్యం ప్రయత్నించిన సందర్భంలో సిఐటియు ఆధ్వర్యాన కార్మికులు పలురూపాల్లో ఆందోళనలు చేపట్టారు. ప్రస్తుతం కల్పిస్తున్న 14 రోజుల పని దినాలు కాకుండా పూర్తిస్థాయిలో పని కల్పించడం కోసం మరోవైపు న్యాయ పోరాటం సాగిస్తోంది. సిఐటియు చేసిన సాగించిన పోరాటాల ఫలితంగా నాగార్జున అగ్రికెమ్ పరిశ్రమలో వేతన ఒప్పందానికి యాజమాన్యం ముందుకొచ్చింది. యునైటెడ్ బేవరేజెస్‌లో కార్మికులకు ఇప్పుడు కల్పిస్తున్న 13 రోజుల పనిదినాలు కాకుండా పూర్తిస్థాయి పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ పలురూపాల్లో ఆందోళనలు చేపట్టారు. కార్మికశాఖ అధికారులు జోక్యం చేసుకుని ఈ అంశంపై చర్చిస్తున్నారు. పారిశ్రామిక కార్మికులు సాగించిన పోరాటాలన్నింటికీ సిపిఎం అండగా నిలిచింది.

స్కీమ్‌వర్కర్ల పోరాటాలకు మద్దతు

అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్ల సాధనకు ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో అనివార్యంగా సమ్మెకు దిగాల్సి వచ్చింది. గతేడాది డిసెంబర్ 12 నుంచి ఈ ఏడాది జనవరి 22 వరకు 42 రోజుల పాటు సమ్మె చేశారు.

ఆందోళన చేస్తున్న యునైటెడ్ బ్రేవరీస్ కార్మికులు (ఫైల్)

సమ్మెలో భాగంగా ధర్నాలు, రాస్తారోకోలు, మానవహారాలు, భిక్షాటన, వంటావార్పు, కొవ్వొత్తుల ర్యాలీ, సత్యాగ్రహ దీక్షలు, 24 గంటల నిరాహార దీక్షలు వంటి రూపాల్లో ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటి రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, పశు సంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు ఇళ్లను ముట్టడించడం, ఎమ్మెల్యేల జిల్లా వంటావార్పు, కలెక్టరేట్ వద్ద బైఠాయింపు వంటి కార్యక్రమాలతో ప్రభుత్వానికి తమ నిరసనను తెలిపారు. ఒకనొక దశలో వారిని తొలగించేందుకు సిద్ధపడిన తరుణంలో సిపిఎం మద్దతుగా నిలిచి పోరాటాన్ని ఉధృతం చేయడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఎన్నికల తర్వాత వారి డిమాండ్లను నెరవేరుస్తామంటూ హామీ నిచ్చింది. ఆశావర్కర్ల సమస్యలపై గతేడాది డిసెంబర్ 13 నుంచి రెండు రోజుల పాటు 36 గంటల ధర్నా, 15న కలెక్టరేట్ ముట్టడి చేపట్టారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ ఏడాది ఫిబ్రవరిలో డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం చెల్లింపు తదితర అంశాలపై కార్మికులు 2022 మార్చి 14న చేపట్టిన చలో విజయవాడను పోలీసుల సాయంతో భగ్నం చేసింది. గృహ నిర్బంధాలు, ముందస్తు అరెస్టులకు పాల్పడింది. అదేరోజున అంగన్‌వాడీలు తమ సమస్యలపై విజయవాడలో చేపట్టనున్న మూడు రిలే దీక్షలకు జిల్లా నుంచి బయలుదేరి వెళ్తారన్న సమాచారంతో అంగన్‌వాడీ కార్యకర్తలపై ప్రభుత్వం నిర్బంధించింది. చలో విజయవాడకు ఆశా కార్యకర్తలు బయలుదేరకపోయినా ప్రభుత్వం వారిని గృహ నిర్బంధాలకు పాల్పడింది. స్కీమ్‌వర్కర్ల అక్రమ అరెస్టులు, గృహ నిర్బంధాలను సిపిఎం నిర్ద్వందంగా ఖండించి వారి పోరాటాలకు సంఘీభావం తెలిపింది.

అసంఘటితరంగ కార్మికులకు అండగా...

భవన నిర్మాణ కార్మికులపై భవన నిర్మాణ కార్మిక సంఘం అలుపెరగని పోరాటాలూ చేస్తూనే ఉంది. భవన నిర్మాణాల ద్వారా సమకూరిన సెస్‌ను కార్మికుల సంక్షేమానికే కేటాయించాలంటూ అప్పటి శాసనసభాపతి తమ్మినేని సీతారాంకు వినతిపత్రం అందించారు. మందస మండలం సారంగిపురం రైస్‌మిల్లు డ్రైవర్లు తమకు వేతనం పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ ఏడాది జనవరిలో మూడు రోజుల పాటు సమ్మె చేశారు. సిఐటియు చేసిన ఆందోళనల ఫలితంగా డ్రైవర్ల వేతనాలు పెరిగాయి. ఆచార్య ఎన్‌జి రంగా విశ్వవిద్యాలయం పరిధిలోని శ్రీకాకుళం మండలం రాగోలు వ్యవసాయ పరిశోధనా కేంద్రం, ఆమదాలవలస కెవికెలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కారం కోసం ఏడు రోజుల పాటు చేపట్టిన సమ్మెకు సిఐటియు మద్దతు పలికింది.

మున్సిపల్ కార్మికులు గతేడాది డిసెంబరు 26 నుంచి జనవరి 12 వరకు 16 రోజుల పాటు చేపట్టిన సమ్మెకు సిపిఎం తన సంపూర్ణ మద్దతు తెలిపింది. సమగ్ర శిక్ష ఉద్యోగులు గతేడాది డిసెంబర్ 20 నుంచి ఈ ఏడాది జనవరి 12 వరకు 22 రోజుల పాటు చేపట్టిన సమ్మెకు సిఐటియు మద్దతుగా నిలిచింది. జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్న రైస్ మిల్లు కార్మికుల సమస్యలపై ఫిబ్రవరి 26న కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యాన కార్మికులు ధర్నా చేశారు. వీరందరి ఆందోళనల వెనుక సిపిఎం వెన్నంటి ఉండి వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి సల్పుతోంది.

పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం

- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు
- సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
- విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టీ

బారువ మెరైన్ పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న డిఐజి గోపీనాథ్ జెట్టీ

ప్రజాశక్తి - సోంపేట, మందస

పెండింగ్ కేసుల దర్యాప్తును సమగ్ర విచారణతో వేగవంతంగా పూర్తి చేయాలని విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టీ ఆదేశించారు. నిర్లక్ష్యం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మందస పోలీస్‌స్టేషన్, సోంపేట సర్కిల్ కార్యాలయాన్ని ఎస్‌పి మహేశ్వర రెడ్డితో కలిసి గురువారం సందర్శించి తనిఖీలు నిర్వహించారు. మందసలో నూతనంగా నిర్మించిన పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణాన్ని పరిశీలించారు. స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిబిఐ, సిఐడి పోలీసులమంటూ సైబర్ నేరగాళ్లు ప్రజలను నమ్మించి సైబర్ మోసాలు చేస్తుంటారని తెలిపారు. బ్యాంకుల నుంచి ఫోన్లు చేస్తున్నామని కొందరు, బహుమతులు వచ్చాయమంటూ మరికొందరు ఫోన్లు చేసి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారని చెప్పారు. ఒటిపిలను ఎవరితోనూ పంచుకోవద్దన్నారు. ఫోన్‌లో తెలియని లింక్‌లను క్లిక్ చేయొద్దని సూచించారు. ప్రలోభపెట్టే సందేశాలు, ఫోన్ కాల్స్ వస్తే వెంటనే 1930 సైబర్ టోల్ ఫ్రీ నంబరుకు గానీ నేషనల్ కస్టమర్ హెల్ప్‌లైన్ (1800 11 4000), సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ cybercrime.gov.inలో వివరాలు నమోదు చేసి, సంబంధిత స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ బాల్యవివాహాలు జరుగుతున్నాయని, వాటిని నిరోధించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. చెడు సావాసాలు, మత్తు పదార్థాల వినియోగంపై జాగ్రత్తగా ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాల్లో భాగస్వాములు కాకుండా విద్యార్థులు చదువుపైనే దృష్టిసారించాలని సూచించారు. గంజాయి, మత్తు పదార్థాల రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అటువంటి సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం బారువ మెరైన్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. భద్రతా దృష్ట్యా తీర ప్రాంత ముందస్తు సమాచార సేకరణ విషయమై ఆరా తీశారు. గస్తీ పెంచుతూ భద్రతను పర్యవేక్షించాలని అధికారులను సూచించారు. కార్యక్రమంలో ఎఎస్‌పి పి.శ్రీనివాసరావు, డిఎస్‌పి శ్రీనివాసరావు, సిఐలు తిరుపతిరావు, మంగరాజు, మెరైన్ సిఐ టి.వి.జె రమేష్ కుమార్, ఎస్ఐ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపు దుర్మార్గం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోనే విద్యుత్ ఛార్జీలను పెంచడం దుర్మార్గమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి గాదం వెంకట త్రినాథరావు, డిసిసి అధ్యక్షులు అంబటి కృష్ణారావు విమర్శించారు. విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ నగరంలోని ఇపిడిసిఎల్ సర్కిల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ దశలో విద్యుత్ ఛార్జీలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై మరింత భారం మోపడం అన్యాయమన్నారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాల పేరుతో ఉచిత హామీలు ఇచ్చిన కూటమి నాయకులు విద్యుత్ ఛార్జీలను పెంచబోమని చెప్పారని, అందుకు భిన్నంగా ఇప్పుడు ధరలు పెంచాలన్న నిర్ణయం సరికాదన్నారు. రైతులకు ఖరీఫ్ పెట్టుబడులు రాక దీనావస్థలో ఉన్నారని, రైతులను ఆదుకోవాల్సిన సమయంలో తిరిగి భారాలు మోపడం సరికాదన్నారు. రాష్ట్రంలో రైతులకు ప్రజలకు మేలు చేసేందుకు తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వమే శరణ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వ ఒత్తిళ్లకు తలవంచి కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికొదిలేసిందని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు పెంచి గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇస్తున్నామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్రంలో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు విరమించాలని, లేకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రెల్ల సురేష్ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.వి.ఎల్.ఎస్ ఈశ్వరి, ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.మధుసూదనరావు, ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎ.వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాల్టీ ఆదాయ వనరులు పెంచుకోవాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా మున్సిపాల్టీలో ఆదాయ వనరులు పెంచుకొని అభివృద్ధిపథంలో నడిపించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులకు సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్‌తో కలిసి మున్సిపల్ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలోని 23 వార్డుల్లో పూర్తిస్థాయిలో ప్రజలకు తాగునీరు అందించాలన్నారు. ఇంటి పన్నులు, ఖాళీ స్థలాలు, టౌన్ ప్లానింగ్ ద్వారా ఆదాయాలను పెంచుకోవాలని సూచించారు. రెవెన్యూ పెంచుకుంటేనే మున్సిపాల్టీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయగలమని చెప్పారు. రెవెన్యూ బకాయిల వసూళ్లలో నిర్లక్ష్యం వహించకుండా శత శాతం లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. రోడ్డుపై తిరుగుతున్న పశువుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని, సిబ్బందికి ఏయే బాధ్యతలు అప్పగిస్తున్నదీ రికార్డులు నిర్వహించాలని తెలిపారు. దీపం-2 పథకం ద్వారా అర్హులకు పూర్తిస్థాయిలో సిలిండర్లు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కమిషనర్ ఎన్.రమేష్ పాల్గొన్నారు.

రాయితీపై వేరుశనగ విత్తనాల పంపిణీ

రబీ సీజన్‌లో ఆరుతడి పంటల కోసం రైతులకు రాయితీపై విత్తనాలను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ రైతులకు పంపిణీ చేశారు. ఈదుపురానికి చెందిన బలిజపల్లి జానకికి సిఎం చంద్రబాబు నాయుడు హామీ మేరకు మూడు సెంట్ల ఇళ్ల స్థలాన్ని మంజూరు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కె.జగన్మోహనరావు, మండల వ్యవసాయ అధికారులు బి.నరసింహమూర్తి, దుర్గాప్రసాద్, వ్యవసాయ సహాయకులు మల్లేష్, ప్రవీణ్, వెంకటేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఉద్దానంలో విద్యుత్ వెలుగులు

- 170 గ్రామాలకు నాణ్యమైన కరెంటు సరఫరా
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
- కొర్లాం విద్యుత్ సబ్‌స్టేషన్‌కు సిఎం వర్చువల్ శంకుస్థాపన

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

కొర్లాం విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుతో ఉద్దాన ప్రాంతానికి మరింత విద్యుత్ వెలుగులు రానున్నాయని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. సోంపేట మండలంలోని కొర్లాం 132/33 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్‌ను వర్చువల్ విధానం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం శంకుస్థాపన చేశారు. ఇచ్ఛాపురం సబ్ స్టేషన్ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్, ఎమ్మెల్యే పాల్గొని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రితో మాట్లాడారు. కొర్లాం సబ్ స్టేషన్ ఏర్పాటు వల్ల ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ సోంపేట, కవిటి, కంచిలి, మందస ప్రాంతంలో అధిక శాతం గ్రామాలకు పలాస, ఇచ్ఛాపురం ప్రాంత పరిధిలోని 132/33 కె.వి సబ్ స్టేషన్ల నుంచి ప్రస్తుతం విద్యుత్ సరఫరా జరుగుతోందన్నారు. సుమారు 170 గ్రామాలు వీటికి దూరప్రాంతాలు కావడం వల్ల లోవోల్టేజీ సమస్యలు అధికంగా వస్తున్నాయని చెప్పారు. ఇకపై ఉద్దానం ప్రాంతంలో వ్యవసాయ రంగానికి, బారువ పర్యాటక కేంద్రాభివృద్ధికి, సోంపేట, కవిటి, కంచిలి, మందస ప్రాంతాల్లో గృహ నిర్మాణ రంగ అవసరాలకు నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ కొర్లాం ప్రాంతంలో 132/33 కె.వి సబ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఇది పూర్తయితే నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. వ్యవసాయానికి పగటిపూట తొమ్మిది గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయొచ్చని చెప్పారు. లోవోల్టేజీ సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయన్నారు. సుమారు మూడు లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, ట్రాన్స్‌కో ఎస్ఇ ఎ.వి రమణ, ఇపిడిసిఎల్ ఎస్ఇ కృష్ణమూర్తి, కన్‌స్ట్రక్షన్ ఇఇ ప్రేమ్‌చంద్, డిఇఇ మంచు శ్రీనివాసరావు, ఎఇఇ నాగేశ్వరరావు, ఎఇ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - కోటబొమ్మాళి

ఈనెల 9, 10 తేదీల్లో పలాసలో నిర్వహించే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కమిటీ సభ్యులు నంబూరు షణ్ముఖరావు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సిపిఎం మండల నాయకులు హనుమంతు ఈశ్వరరావు అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. 9వ తేదీన పలాస ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి పాతబస్టాండ్ వరకు భారీ ర్యాలీ, అనంతరం బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్ సభలో ప్రసంగిస్తారని తెలిపారు. సిపిఎం శ్రేణులు, అభ్యుదయవాదులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాలను మోపుతోందని విమర్శించారు. ట్రూ అప్ ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొండపేట ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు చేసి వచ్చే ఏడాదికైనా రైతాంగానికి నీరు ఇవ్వాలన్నారు.

స్విమ్మింగ్‌లో సాయి గీతికకు స్వర్ణం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

పల్నాడు జిల్లా నరసారావుపేటలో ఈనెల ఐదు నుంచి ఏడో తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ స్విమ్మింగ్ పోటీల్లో శ్రీకాకుళం నగరానికి చెందిన డి.సాయి గీతిక స్వర్ణ పతకం సాధించింది. స్థానిక గాయత్రి స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న సాయి గీతిక అండర్-17 పోటీల్లో 400 ఫ్రీ స్టైల్ మీటర్స్ స్విమ్మింగ్‌లో స్వర్ణం, 800 ఫ్రీ స్టైల్ మీటర్స్ స్విమ్మింగ్‌లో, 200 మీటర్స్ ఫ్లై స్విమ్మింగ్‌లో సిల్వర్ మెడల్ సాధించింది. నగరానికి చెందిన బుడుమూరు స్పందన 200 మీటర్ల ఫ్రీ స్టైల్‌లో సిల్వర్ మెడల్, 400 మీటర్స్ ఫ్రీ స్టైల్‌లో బ్రాంజ్ మెడల్ సాధించింది. వీరు ఈనెల 22వ తేదీ నుంచి గుజరాత్‌లో నిర్వహించే జాతీయ స్విమ్మింగ్ పోటీలకు అర్హత సాధించారు. పతకాలు సాధించిన సాయి గీతిక, స్పందనలను జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.తిరుమల చైతన్య, ఎస్‌జిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.వి రమణ, స్విమ్మింగ్ కోచ్ షేక్ సుభాన్, కిశోర్ అభినందించారు.

రైతు బాంధవుడు ఎన్.జి రంగా

ఎమ్మెల్యే గొండు శంకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

గాంధేయవాదిగా స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్ర పోషించడంతో పాటు రైతుల కోసం అలుపెరగని ఉద్యమాలతో వెన్నంటి నిలిచిన మహోన్నత వ్యక్తి ఆచార్య ఎన్.జి రంగా అని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని శాంతినగర్ కాలనీలో ఉన్న గాంధీజీ స్మృతివనంలో ఎన్.జి రంగా 124వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయ పాఠశాల ప్రారంభించి ఎందరికో రాజకీయ గురువుగా నిలిచిన స్ఫూర్తిదాత అని కొనియాడారు. శ్రీకాకుళం జిల్లాతో రంగాకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. పార్లమెంట్ సభ్యునిగా 60 ఏళ్లపాటు ప్రాతినిధ్యం వహించి గిన్నిస్ రికార్డు నెలకొల్పిన ఏకైక వ్యక్తి అని కొనియాడారు. జిల్లా నుంచి ఒకసారి పార్లమెంట్ సభ్యునిగా సేవలందించి ప్రజల మదిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించారన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల స్మృతివనంలో మహనీయుల స్ఫూర్తి భావితరాలకు అందేలా చేస్తున్న కృషి ఎంతో గొప్పదని మాజీ మంత్రి త్రిపురాన వెంకటరత్నం అన్నారు. అనంతరం విగ్రహదాత త్రిపురాన వెంకటరత్నం, ఎమ్మెల్యే గొండు శంకర్‌ను గాంధీ మందిర కమిటీ ప్రతినిధులు సత్కరించారు. అవధాన పండితులు పైడి హరనాథరావు ఎన్‌జి రంగా గొప్పతనాన్ని కీర్తిస్తూ గేయాన్ని ఆలపించారు. తొలుత గాంధీ మందిరంలో బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో గాంధీ మందిర కమిటీ ప్రతినిధులు సురంగి మోహనరావు, జామి భీమశంకర్, నటుకుల మోహన్, కొంక్యాన వేణుగోపాల్, పొన్నాడ రవికుమార్, ఎం.వి.వి.ఎస్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఎన్.జి రంగా విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శంకర్

నేడు మినీ జాబ్‌మేళా

శ్రీకాకుళం అర్బన్ : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి శాఖ సంయుక్తంగా పదో తరగతి నుంచి పిజి వరకు విద్యార్హత కలిగిన 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసు గల వికలాంగులతో పాటు ఇతరులకు ఈనెల ఎనిమిదో తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు.సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి నగరంలోని నెహ్రూ యువ కేంద్రంలో నిర్వహిస్తున్న జాబ్‌మేళాలో పలు ప్రైవేటు సంస్థల ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువత విద్యార్హత పత్రాలు, సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, మూడు బయోడేటా పత్రాలు, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9550967353, 7793454256 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఆమదాలవలస పురపాలక సంఘం

రేఖా నెం.692/2024-ఇ1, **ఇ - ప్రొక్యూర్‌మెంటు టెండరు నోటీసు** తేది:07-11-2024

ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలో ఈ దిగువ తెలిపిన పనులకు ఇ - ప్రొక్యూర్‌మెంటు ద్వారా టెండర్లు కోరబడుచున్నవి.

	సాధారణ నిధుల పనుల సంఖ్య - 02	అంచనా కాంట్రాక్టు విలువ: రూ. 3,47,440/-
1	బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ చేయుటకు ప్రారంభ తేది	08-11-2024 ఉ॥11.00 గం॥లకు
2	బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ చేయుటకు ఆఖరు తేది	16-11-2024 మ॥ 1.00 గం॥ లకు
3	బిడ్ స్వీకరించుటకు ఆఖరు తేది	16-11-2024 మ॥ 3.00 గం॥ లకు
4	బిడ్ తెరుచు తేది	16-11-2024 సా॥ 4.00 గం॥ లకు

ఇతర వివరములకు ఆఫీసు పనివేళల్లో సంబంధిత విభాగ అధికారులను సంప్రదించి తెలుసుకోవచ్చును.

కమీషనరు
ఆమదాలవలస పురపాలక సంఘం

IN THE HONOURABLE COURT OF THE FIRST ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT SRIKAKULAM
O.S.322/2023

BETWEEN:
Simhadri Srinivasa Rao, S/o Late Raja Rao, aged about 56 years,Business and Agriculture, R/at. Santhaseetharampuram Village, Etcherla Mandalam, Srikakulam District... ...Plaintiff

AND
Potnuru Nageswara Rao ... Defendant

To
Potnuru Nageswara Rao, S/o Suryanarayana, Aged about years,Real Estate Business, R/a. Etcherla Village and Mandalam, Srikakulam District.

NOTICE

పై నెంబరు దావాలో వాది గారు ప్రామిసరీ నోట్ క్రింద తనకు రావాల్సిన బాకీ అమౌంట్ నిమిత్తం పైకోర్టులో దావా దాఖలు చేయగా మీకు నోటీసు నిమిత్తం తేదీ : 21.11.2024 నాటికి వాయిదా అయి ఉన్నది. కావున, వాయిదా నాడు అనగాపై తేదీన ఉ.గం.10.30 ని.లకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగాగాని లేదా అడ్వకేట్ గారి ద్వారాగా గాని హాజరై మీకు గల అక్షేపణలు తెలియజేసుకోవలెను లేనియెడల శ్రీకోర్టువారు మీ పరోక్షమున పై దావాను తీర్మానించడ మగునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

పి.వి.ఎస్. సీతారామయ్య
బి.వి.పి. సుబ్రహ్మణ్యం
అడ్వకేట్స్
న్యూ కాలనీ, శ్రీకాకుళం. సెల్ : 9848407726.

IN THE HONOURABLE COURT OF THE FIRST ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT SRIKAKULAM
O.S.326/2023

BETWEEN:
Simhadri Srinivasa Rao, S/o Late Raja Rao, aged about 56 years,Business and Agriculture, R/at. Santhaseetharampuram Village, Etcherla Mandalam, Srikakulam District... ...Plaintiff

AND
Potnuru Nageswara Rao ... Defendant

To
Potnuru Nageswara Rao, S/o Suryanarayana, Aged about years,Real Estate Business, R/a. Etcherla Village and Mandalam, Srikakulam District.

NOTICE

పై నెంబరు దావాలో వాది గారు ప్రామిసరీ నోట్ క్రింద తనకు రావాల్సిన బాకీ అమౌంట్ నిమిత్తం పైకోర్టులో దావా దాఖలు చేయగా మీకు నోటీసు నిమిత్తం తేదీ : 21.11.2024 నాటికి వాయిదా అయి ఉన్నది. కావున, వాయిదా నాడు అనగాపై తేదీన ఉ.గం.10.30 ని.లకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగాగాని లేదా అడ్వకేట్ గారి ద్వారాగా గాని హాజరై మీకు గల అక్షేపణలు తెలియజేసుకోవలెను లేనియెడల శ్రీకోర్టువారు మీ పరోక్షమున పై దావాను తీర్మానించడ మగునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

పి.వి.ఎస్. సీతారామయ్య
బి.వి.పి. సుబ్రహ్మణ్యం
అడ్వకేట్స్
న్యూ కాలనీ, శ్రీకాకుళం. సెల్ : 9848407726.

మాట్లాడుతున్న నాగమణి

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- మెళియాపుట్టి

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఆశా వర్కర్ల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు కె.నాగమణి డిమాండ్ చేశారు. మండలంలోని చాపర సిఐటియు కార్యాలయంలో ఆశా వర్కర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలపై కుటుంబ సంక్షేమశాఖ అధికారులు యూనియన్ నాయకులతో నిర్వహించిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జిఒలను వెంటనే విడుదల చేయాలన్నారు. 60 నుంచి 62 ఏళ్ల వయసు పెంపుదల జిఒ రాకపోవడంతో ఆశా వర్కర్లు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఉద్యోగ విరమణ బెనిఫిట్ కూడా అందలేదన్నారు. ఇటీవల అనేక మంది ఆశా వర్కర్లు మృతి చెందారని, వారి కుటుంబాలకు బీమా సౌకర్యం కూడా వర్తించలేదని అన్నారు. ఆశా వర్కర్లకు సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా యూనియన్ అధ్యక్షులు బి.ధనలక్ష్మి జిల్లా ఉపాధ్యక్షులు స్వర్ణలత, మండల అధ్యక్షులు కె.పద్మ, సిహెచ్‌డబ్ల్యు మండల అధ్యక్ష, కార్యదర్శులు మజ్ను, రోహిణి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.సూరయ్య, పోలాకి ప్రసాదరావు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

రాష్ట్రస్థాయి రూప్ స్కిప్పింగ్ పోటీలకు గోవిందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు కె.హరిబాబు తెలిపారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్.నాగరాజును గురువారం అభినందించారు. ఈ నెల 8న భీమవరంలో నిర్వహించే పోటీలకు బతకల జస్వంత్, బతకల హర్షవర్ధన్, పుచ్చ గిరిజ, మానం ఢిల్లేశ్వరి అండర్-14, అండర్-17 విభాగాల్లో పోటీ పాల్గొంటున్నట్లు పీడీ తెలిపారు. విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. పోటీలకు వెళ్లే విద్యార్థులను జి.లక్ష్మణరావు, ఉమారావు, సీతమ్మ, సత్యరాజు, ఉమామహేశ్వరి, రాజశేఖర్ అభినందించారు.

పోలవరం విద్యార్థులు...

టెక్కలి రూరల్: రాష్ట్రస్థాయి పోటీలకు పోలవరం జెడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు విలియమ్స్ ఒక ప్రకటనలో తెలిపారు. 8, 9, 10 తేదీల్లో భీమవరంలో జరగబోయే అండర్-17 విభాగంలో రోప్ స్కిప్పింగ్ క్రీడకు ఎం.యోగేశ్వరరావు ఎంపికయ్యారని అన్నారు. కడపలో జరగబోయే అండర్-14 విభాగం రగ్బీ క్రీడలో కె.శిరీష, కె.అభిషేక్, ఎ.వరుణ్ ఎంపికయ్యారు. 9, 10, 11 తేదీల్లో విశాఖపట్నం వేదికగా అండర్-14 విభాగంలో నెట్ బాల్ క్రీడలో సాహూ కాజల్, ఎం.చరణ్ రాష్ట్రస్థాయిలో జరగబోయే క్రీడల్లో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయుడు జగదీశ్వరరావు తెలియజేశారు.

నిరుద్యోగుల ఆశలపై నీళ్లు

ప్రజాశక్తి- టెక్కలి

ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న డిఎస్‌సి నోటిపికేషన్ వాయిదా వేడయంపై నిరుద్యోగ అభ్యర్థులు డీలాపడ్డారు. గత ప్రభుత్వ హయాం నుంచి ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ నిమిత్తం నోటిపికేషన్ ప్రకటిస్తామని చెబుతూనే వాయిదాలు వేసుకొస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు డిఎస్‌సి నోటిపికేషన్ జారీ చేస్తామని చెబుతూ ఈ నెల 6న తేదీనీ ప్రకటించింది. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఇచ్చినహామీ అమలు కాబోతుందన్న నమ్మకంతో బిఇడి, డిఎడ్ పూర్తి చేసిన అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూశారు. ఈ క్రమంలో టెట్‌లో ఉతీర్ణులై డిఎస్‌సి రాసేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే చివరి నిమిషంలో డిఎస్‌సి నోటిఫికేషన్ వాయిదా వేయడంతో నిరుద్యోగ అభ్యర్థుల ఆశలపై నీళ్లు జల్లింది. కొందరు నిరుద్యోగులయితే డిఎస్‌సి నోటిఫికేషన్ వచ్చేస్తుందన్న నమ్మకంతో ప్రస్తుతం పనిచేస్తున్న ప్రయివేట్ పాఠశాలలు విడిచిపెట్టి కోచింగ్ నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. మరికొందరైతే ఇంటివద్దనే శిక్షణ ప్రారంభించారు. నోటిఫికేషన్ వెలువడు తుంది... ఉపాధ్యాయ పోస్టులు భర్తీ అవుతాదని ఆశిస్తున్న క్రమంలో వాయిదా పడడం నిరాశ కలిగించింది. కాగా, ప్రస్తుతం ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలంటే సాంకేతిక పరమైన ఇబ్బందులు ఉన్నాయనే వాదన పలు సంఘ నాయకుల నుంచి వెలువడుతుంది. ప్రస్తుతం చాలా వరకు మిగులు ఉపాధ్యాయులు ఉన్నారు. వారిని ఇంకా ఎక్కడా సర్ధలేదు. గత ప్రభుత్వ హయాంలో ప్రాథుక పాఠశాలలు నిర్వీర్యం చేసే 117 జిఒ రద్దు కాలేదు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన జిఒని రద్దు చేస్తామని కూటమి ప్రభుత్వం హామీనిచ్చింది కూడా. ముందుగా అది అమలు కావాలి. జిఒ రద్దయితే యథావిథిగా ప్రాథమిక పాఠశాలలు మరలా వెను కకు వస్తాయి. అప్పుడు ఉపాధ్యాయులు సర్దుబాటు అవుతుం ది. ఇదిలా ఉండగా గత ప్రభుత్వం జారీ చేసిన జిఒ వల్లేనే మండల విద్యాశాఖాధి కారుల పోస్టులను ఏర్పాటు చేశారు. జిఒ రద్దయితే అదనంగా మంజూరు చేసిన పోస్టులు రద్దు కావాలి. ఇటువంటి సాంకేతిక లోపాలు సవరించకుండా ఉపాధ్యాయ ఖాళీలు భర్తీకి కూటమి ప్రభుత్వం సిద్ధపడి సాహసం చేసినా... నోటిఫికేషన్ వాయిదా పడడంతో నిరుద్యోగ అభ్యర్థులు డీలా పడ్డారు. ఇప్పటికైన ప్రభుత్వం డిఎస్‌సి ప్రకటనపై సత్వరంగా నిర్ణయం తీసుకుంటే మంచిదని పలువురు ఆశపడుతున్నారు.

రాజేశ్వరరావు ఆశయాలు కొనసాగిద్దాం

సిపిఎం సీనియర్ నాయకులు శ్రీనివాసు

ప్రజాశక్తి- సోంపేట

ప్రజా పోరాటాలకు దిక్సూచిగా మారి చిన్న వయసులోనే అశువులు బాసిన గంటి రాజేశ్వరరావు ఆశయాలను మనమంతా కొనసాగిద్దామని సిపిఎం సీనియర్ నాయకుడు కె.శ్రీనివాసు పిలుపునిచ్చారు. రాజేశ్వరరావు 72వ వర్థంతి పురస్కరించుకొని బారువ చాట్ల బజారులో ఉన్న ఆయన విగ్రహం వద్ద గురువారం సభ నిర్వహించారు. ముందుగా రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అలాగే దుంపల కృష్ణారావు సిపిఎం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1924లో జన్మించిన రాజేశ్వరరావు కేవలం 28 ఏళ్లు మాత్రం జీవించారని, కానీ, ప్రజా పోరాటాల్లో చెరగని ముద్ర వేశారని గుర్తు చేశారు. 16 ఏళ్ల వయసులోనే స్వాతంత్ర పోరాటంలో పాల్గొని జైలుకెళ్లారన్నారు విద్యార్థి, కార్మికోద్యమ నాయకుడిగా, రైతాంగ సమీకర్తగా పనిచేశారని గుర్తు చేశారు. రాజేశ్వరరావు పోరాటం చేసిన ప్రజావ్యతిరేక విధానాలనే ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయన్నారు. సిపిఎం నాయకులు జుత్తు సింహాచలం మాట్లాడుతూ రాజేశ్వరరావు ఆశయ సాధన మనమార్గం కావాలన్నారు. సిపిఎం నాయకులు సంగారు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశ సంపదను బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. యుటిఎఫ్ నాయకులు పైల హేమసుందరరావు, గోరకల శ్రీనివాసరావు ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గురించి తెలిపారు. సభ అనంతరం కళాకారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పొందర చిరంజీవి వందన సమర్పణ చేశారు.

మాట్లాడుతున్న శ్రీనివాసు

ఆక్రమణలు తొలగించాలని వినతి

వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం మున్సిపాల్టీ పరిధిలోని బెలుల్పడ జామి ఎల్లమ్మ ఆలయం సమీపంలోని కోటేరు బంద ఆక్రమణలకు గురైందని, వాటిని తొలగించాలని స్థానికులు కోరారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ గురువారం ఇచ్ఛాపురం పర్యటనలో భాగంగా ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించి కలెక్టర్, ఎమ్మెల్యే కోటేరు బందను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు 35 ఎకరాల 22 సెంట్లు ఉన్న కోటేరు బంద 10.78 ఎకరాలు ఆక్రమణలకు గురైందని అధికారులు సర్వేలో తేలింది. ఆక్రమణలు తొలగించకుడా ఉన్న స్థలంలోనే అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ వెంటనే సర్వే చేపట్టి ఆక్రమణలు తొలగించాలని సంబందిత అదికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో కొండా శంకరరెడ్డి, సి.పాపారావు, బడే చొరబాబు, తిప్పిన కూర్మారావు, చాట్ల లోహిదాస్‌రెడ్డి, బింగి యాదవరావు, గిన్ని చిన్న, పాల్గొన్నారు. అనంతరం బాహుదా ఛానల్‌ను కలెక్టర్ పరిశీలించారు. మండల పరిధిలోని 11 బాహుదా చానల్స్‌ను రూ.21 కోట్లతో మరమ్మతులు చేపతామని తెలిపారు.

10న సబ్ జూనియర్స్ తైక్వాండో పోటీలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఈ నెల 10న నగరంలోని టౌన్‌హాల్‌లో జిల్లాస్థాయి సబ్ జూనియర్స్ తైక్వాండో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను వెల్లడించారు. ఆరోజు 38వ జిల్లాస్థాయి సబ్ జూనియర్ కూర్గీ, 13వ జిల్లాస్థాయి పూమ్ సే ఛాంపియన్ షిప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బాలురు, బాలికల విభాగాలకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయి సబ్ జూనియర్స్ తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఏడేళ్ల నుంచి 11 ఏళ్ల మధ్య వయసు ఉన్న క్రీడాకారులే ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు తైక్వాండో కోచ్‌లు గౌతమ్ 8919591487, నవీన్ 9000655520 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

లక్ష్మీదేవిపేటలో పంటకోత ప్రయోగం

ప్రజాశక్తి- బూర్జ

మండలంలో పంటకోత ప్రయోగాలు చేపడుతున్నట్లు మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు అన్నారు. మండలంలో గురువారం పంటకోత ప్రయోగాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెంద్యాల లక్ష్మీదేవిపేటలో గండివలస శేషగిరిరావు పొలంలో వరి పంటలో పంట కోత ప్రయోగం చేపట్టినట్లు ఆయన తెలిపారు. జనసంపద స్వర్ణ రకంలో 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 15.24 కేజీల దిగుబడి వచ్చిందన్నారు. ఎకరాకు 30 బస్తాలు దిగుబడి వస్తుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో మండలంలో మంచి దిగుబడులు వస్తాయన్నారు. కార్యక్రమంలో డివిజనల్ గణాంక అధికారి సుజాత, సహాయ గణాంకాధికారి ఉషారాణి, గ్రామ వ్యవసాయ సహాయకులు పోలరాజు, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాన్ని పరిశీలిస్తున్న ఎఒ శ్రీనివాసరావు

ఎమ్మెల్యే వ్యక్తిత్వానికి మచ్చుతునక

టిఫిన్ చేస్తున్న ఎమ్మెల్యే అశోక్

ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఇచ్ఛాపురం నియోజకవర్గంలోనే కాకుండా ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఆయన గురించి తెలియని వారుండరేమో. హ్యాట్రిక్ విజయాలతో దూసుకుపోతున్న ఎమ్మెల్యే అశోక్ వ్యక్తిత్వానికి ఓ మచ్చుతునక ఈ చిత్రం. కవిటి బస్టాండ్‌లోని ఓ చిన్న హోటల్ లో టిఫిన్ చేస్తూ సరదా కబుర్లు చెబుతున్న ఆయన చిత్రం మరోమారు ట్రెండింగ్‌లో నిలిచింది. సమయం సందర్భం లేకుండా ఎల్లవేళలా కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండే అశోక్ అధికారం, హోదా పట్టించుకోకుండా నలుగురితో కలిసిపోవడమే ఆయన విజయ రహస్యమని ఈ చిత్రం చెబుతున్నట్లు ఉంది కదూ. - ప్రజాశక్తి, కవిటి

దుస్తులు, నిత్యావసర సరుకులు అందజేస్తున్న సాయికుమార్

బాధితులను ఆదుకోవాలి

ప్రజాశక్తి- లావేరు

మండలంలోని సహపురం, గుర్రలాపాళెంలో ఇటీవల ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయిన బాధితులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని రణస్థలం ఎంపిపి ప్రతినిధి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. గురువారం బాధితులు బోర ముసలయ్య, నేతల అప్పయ్యమ్మలను పరామర్శించారు. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బియ్యం, బట్టలు, ఇతర సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలికాలం కావడంతో నిరుపేదలు కావడంతో నివాసం లేక ఆరుబయట వుంటున్నారని, సకాలంలో ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు షేక్ చాన్‌భాష, ఎంపిటిసి జనపాల బానోజీరావు, గొర్లె ప్రభాకర్, భగ్గు హరి, గొర్లె సూరీడు తదితరులున్నారు.

సర్పంచ్ చెక్ పవర్ రద్దు

ప్రజాశక్తి- పొందూరు

మండలం బురిడి కంచరాం సర్పంచ్ గంట్యాడ లక్ష్మి చెక్‌పవర్‌ను రద్దుచేశారు. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలు జారీ చేశారు. గ్రామపంచాయతీకి చెందిన 14, 15 ఆర్థిక సంఘం సాధారణ నిధులను దుర్వినియోగం చేసినట్లు, పనులు చేయకుండానే నిధులు డ్రా చేసినట్లు గ్రామానికి చెందిన వండాన మురళీ జిల్లా కలెక్టర్, డిపిఒకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి నిధులు దుర్వినియోగమైనట్లు నిర్ధారణ కావడంతో సర్పంచ్ చెక్ పవర్ డిపిఒ రద్దు చేశారు. ఈ మేరకు డిపిఒ నుంచి ఆదేశాలు వచ్చినట్లు ఎంపిడిఒ మీసాల మన్మథరావు తెలిపారు. నిబంధనల మేరకు తాత్కాలికంగా చెక్ పవర్ ఇఒపిఆర్‌డికి ఇవ్వనున్నట్లు తెలిపారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న సర్పంచ్ శ్రీరామ్‌ప్రసాద్

ప్రాథమిక విద్య కీలకం

కవిటి: విద్యార్థి జీవితంలో ప్రాథమిక దశలో అభ్యసించే విద్య కీలకమని బొరివంక సర్పంచ్ బెందాలం శ్రీరామ్‌ప్రసాద్ అన్నారు. మండలంలోని బొరివంకలోని ప్రాథమిక పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. స్వతహాగా ఉపాధ్యాయుడైన సర్పంచ్ చాలా రోజుల తరువాత మళ్లీ మాస్టారుగా మారారు. విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి బోధించాలని చెప్పారు. చదువుపై వారిలో ఆసక్తి కలిగేలా బోధన కొనసాగించాలని సూచించారు. అనంతరం మధ్యాన్న భోజనం తయారీని పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గుంటుకు శ్రీధరరావు, పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షుడు బృందావన్ బిశాయి, ఉపాధ్యాయులు దుర్యోధన దొలై, జగన్నాథ దొలై, కొమర రేణుకమ్మ పాల్గొన్నారు.

ఫిర్యాదు చేస్తున్న సుజాత

బంగారు గొలుసు చోరీ

కవిటి: మండలంలోని రాజపురంలో గురువారం సాయంత్రం మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు అందించిన సమాచారం మేరకు రాజపురానికి చెందిన సనపల సుజాత గురువారం సాయంత్రం 5.45 గంటల సమయంలో తోట పని ముగించుకుని వస్తుంది. గ్రామానికి చెందిన పాత బ్రాందీ షాపు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి వాహనంపై వచ్చి సుజాత మెడలో గొలుసు లాక్కొని పరారయ్యాడు. దీంతో స్థానికుల సహకారంతో గురువారం రాత్రి సుజాత తన తులం న్నర బంగారు గొలుసు చోరీకి గురైనట్టు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

12,13న శిక్షణా తరగతులు

పోలాకి: ఈ నెల 12,13న పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ జి.రవికుమార్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. 12న ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. మొదటి రోజు సర్పంచ్‌లకు, రెండో రోజు కార్యదర్శులకు శిక్షణ ఉంటుందని అన్నారు. ఈయనతో పాటు సూపరింటెండెంట్ సూర్యప్రకాష్, ఇఒపిఆర్‌డి పద్మావతి ఉన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమణమూర్తి

ప్రజాశక్తి- సారవకోట

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి వైద్య సిబ్బందికి ఆదేశించారు. మండలంలోని బుడితి సామాజిక ఆరోగ్య కేంద్రం ఆస్పత్రి సలహా గురువారం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు రిఫరల్ కేసులు తగ్గించి ఇక్కడే వైద్య సేవలు అందించాలన్నారు. ఆస్పత్రిలోని సమస్యను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. వార్డులో పర్యటించి అందుతున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సృజన కుమారి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు, రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, సర్పంచ్ పొన్నాన శంకరరావు, సురవరపు తిరుపతిరావు, సారవకోట రామారావు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

మండలంలోని కరకవలస మాజీ సర్పంచ్ బొంగు గోవిందరావు వైసిపి నుంచి టిడిపిలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జెడ్‌పిటిసి ప్రతినిధి మెండ రాంబాబు, సర్పంచ్‌లు దుంగ స్వామి బాబు, తమన్నగారి సతీష్ కుమార్, గురుగుబెల్లి రమణమూర్తి, తర్ర బలరాం, పొన్నాడ దాలయ్య, దేవ, సంచిరెడ్డి సింహాచలం పాల్గొన్నారు.

ఆర్‌టిసి అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఆర్‌టిసి అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో శ్రీకాకుళం నుంచి పలాస వెళ్లే పాసింజర్ బస్సును గురువారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థమే రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా బస్సులను అందుబాటులోకి తీసుకు వస్తున్నట్టు తెలిపారు. ఆర్‌టిసి సేవలను మరింత విస్తృత పరుస్తున్నామన్నారు. ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆధునీకరణకు కట్టుబడి ఉన్నామన్నారు. సుదూర ప్రాంతాలకు ప్రయాణించే వారికి సౌకర్యవంతంగా ఉంటాయన్నారు. ఆర్‌టిసిని కాపాడుకోవడం ప్రజలందరి బాధ్యతన్నారు. కాంప్లెక్స్ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి ఆదాయ వనరులను పెంచేలా చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణాధికారి ఎ.విజయ్‌కుమార్, డిపో మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న 104 ఉద్యోగులు

104 ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నియోజకవర్గంలో ఉన్న 104 సిబ్బంది స్థానిక ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావును గురువారం తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకు 3 నెలలుగా వేతనాలు ఇవ్వలేదని, తమ కుటుంబాలను ఎలా పోషించాలని ఆవేదన వ్యక్తం చేశారు. 104 సేవలను ప్రభుత్వమే పిహెచ్‌సి ద్వారా నిర్వహించి ప్రజా ధనం వృధా కాకుండా చూడాలని, 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్లు, డిఇఒకు జిఒ నెంబరు 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని, అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరిగి చెల్లించాలని, 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చేయాలని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని, ఉద్యోగులకు యాజమాన్యం నుంచి రావాల్సిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చేయాలని వినతిలో పేర్కొన్నారు. కార్యక్రమంలో 104 సిబ్బంది కె.ఉష, కె.కూర్మారావు, మురళీ, గౌరీశంకర్, రమేష్, సాయి, ఎ.సత్యవతి, సత్యం, శంకర్, కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎఒ పద్మనాభంను ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

వాడివేడిగా మండల సమావేశం

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

మండలంలోని గ్రామ సచివాలయ ఉద్యోగుల పనితీరు మార్చుకోకపోతే క్షమించేది లేదని ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కిల్లి రమాదేవి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఎంపిడిఒ ఎం.పావని అధ్యక్షతన పలు శాఖలపై జరిగిన సమీక్షలో అధికారుల తీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో రెండేళ్లలో అన్నిశాఖల ఆధ్వర్యంలో సమగ్ర అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు అన్నిశాఖల అధికారులు, పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. రైతులకు సేవలందించాల్సిన సచివాలయ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు నిర్లక్ష్యం వహించడం తగదని, ఇదే పరిస్థితి కొనసాగితే క్షమించేది లేదని హెచ్చరించారు. వైసిపి ప్రభుత్వం నిర్వహించిన భూరీ సర్వేతో రైతులకు కొత్త సమస్యలు ఏర్పడ్డాయని, వాటిని పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సుల ద్వారా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ మధుసూదన్‌ను ఆదేశించారు. వైసిపికి చెందిన జెడ్‌పిటిసి నాగేశ్వరరావు, టిడిపి సభ్యుల మధ్య గత ప్రభుత్వ నిర్మాణ బిల్లులపై కొంత వాగ్వివాదం జరిగి సమావేశం వాడి వేడిగా జరిగింది. కార్యక్రమంలో వైస్ ఎంపిపి గోవింద్, వెంకట శివానందమూర్తి, ఎంపిటిసి సూర్యనారాయణ, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్ల అభివృద్ధిపై దృష్టి

ఎమ్మెల్యే గౌతు శిరీష

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

గ్రామీణ రోడ్ల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టిసారించిందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. రూ.7.10 లక్షల వ్యయంతో ఒంకులూరు నుంచి తోటూరు బీచ్ వరకు నిర్మించనున్న ఒపిటిసి కొండప్ప సురేఖ ఆధ్వర్యాన సిసి రోడ్డు పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి పాలనలో రోడ్లు పూర్తిగా నిరాదరణకు గురయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం పల్లె పండగ కార్యక్రమం ద్వారా రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తుందన్నారు. గత పాలనలో నియోజకవర్గంలోని రహదారులకు అతీగతీ లేదని విమర్శించారు. మాజీ మంత్రి అప్పలరాజు కబుర్లతో ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేశారని ఎద్దేవా చేశారు. అంతకుముందు తోటూరు తీరంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ సంధ్య, టిడిపి మండల అధ్యక్షుడు సూరాడ మోహనరావు, ఎంపిటిసి మాజీ సభ్యులు భారతమ్మ, గ్రామ కమిటీ అధ్యక్షుడు ధనుంజయ, లైసెట్టి భీమరావ్, బి.శశిభూషణ్, దాసరి జేజేరావు, పోతనపల్లి సాంబమూర్తి, ఎ.ఉమామహేశ్వరరావు, ఎస్.కామేశ్వరరావు, మరడ దుర్యోధన పాల్గొన్నారు.

గ్రామీణ పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. వజ్రపుకొత్తూరు పిహెచ్‌సి ఆవరణలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షలతో నిర్మించనున్న బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు జి.వసంతస్వామి, సూరాడ మోహనరావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ దువ్వాడ హేమబాబు చౌదరి, మాజీ సర్పంచ్‌లు, తహశీల్దార్ టి.సీతారామయ్య పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శిరీష



మాట్లాడుతున్న కృష్ణమోహన్

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం

పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్

ప్రజాశక్తి- పలాస

పంచాయతీ అభివృద్ధిపై పెంచేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ ఇ.కృష్ణమోహన్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు విడుదల చేస్తున్న నిధులను ఖర్చు చేసేందుకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. పంచాయతీ అభివృద్ధికి ఆదాయ వనరులను సమకూర్చుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేసేందుకు ఆలస్యమైనా పంచాయతీ నిర్వహణను కొనసాగించేందుకు ఆదాయ వనరులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పంచాయతీలో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులను, ప్రణాళికలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. గ్రామ పంచాయతీల్లో జనాభా, స్థితిగతులను పూర్తిగా అవగాహన చేసుకున్నప్పుడే పంచాయతీల అభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. ఆ దిశగా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. కార్యక్రమంలో డిఎల్‌పిఒలు ఐ.వి.రమణ, గోపీబాల, ఎంపిడిఒలు వసంత్‌కుమార్, రమేష్‌నాయుడు, పైల సూర్యనారాయణ, రాజారావు, టి.ఆనందరావు, సమీరాఖాన్, సాగర్‌కుమార్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిలో విద్యార్థుల నైపుణ్యం కీలకం

ప్రజాశక్తి- కొత్తూరు

స్థానిక వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో గురువారం విద్యార్థులకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి బోర్డు ఫర్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ త్రూ ఎడ్యుకేషన్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ సంయుక్తముగా లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాంపై గురువారం ఒకరోజు శిక్షణ ఇచ్చారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ బిసిడిఇ సమన్వయకర్త డాక్టర్ బి.అజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజం ప్రగతిలో విద్యార్థుల నైపుణ్యం ఎంతో కీలకమన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థుల వల్ల సామాజిక సేవ మెరుగవుతుందన్నారు. విద్యార్థులు తలుచుకుంటే దేశం ప్రగతి పథంలోకి వెళ్లడం తథ్యమన్నారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తినిస్తాయన్నారు. విద్యార్థుల కనీస సామర్థ్యాలు పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశమని పేర్కొన్నారు. శిక్షణ ఫౌండేషన్ ఆపరేషన్ మేనేజర్ ఆర్.అప్పారావు మాట్లాడుతూ సమాజంలోని సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు అమలు చేస్తామన్నారు. అలాగే ప్రేరణ మిత్ర యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల బిసిడిఇ కో-ఆర్డినేటర్ జి.మహేష్‌బాబు, సాంకేతిక అధ్యాపకులు ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శిక్షణ ఇస్తున్న అజయ్‌కుమార్

పట్టాను అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

జానకికి ఇళ్ల పట్టా పంపిణీ

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలంలోని ఐటీవల ఈదుపురంలో దీపం-2 కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో బలిశెట్టి జానకి తనకు ఇల్లు లేదని, ఇల్లు స్థలం ఇప్పించాలని సిఎంను కోరారు. ఆ సమయంలో సిఎం హామీనిచ్చారు. ఆ హామీలో భాగంగా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే బెందాళం అశోక్‌లు జానకికి ఇల్లు స్థలం మంజూరు పత్రాన్ని గురువారం అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటరావు, డిటి శ్రీధర్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

'ఐతమ్' అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

జయ

టెక్కలి ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఐసిఇ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఇప్పిలి జయకు జెఎన్‌టియు కాకినాడ యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగంలో పిహెచ్‌డి పట్టాను మంజూరు చేసిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. 'డిటెక్షన్ ఆఫ్ మూవింగ్ టార్గెట్స్ అమాంగ్ క్లట్టర్ యూజింగ్ ఎఫ్‌ఆర్‌ఎఫ్‌టి ఫజ్జీ హైబ్రిడ్ అప్లికేషన్స్ మెథడ్ యూజింగ్ ఎస్‌ఎఆర్ టెక్నిక్స్' అనే అంశంపై జెఎన్‌టియు కాకినాడ ప్రొఫెసర్ బి.టి.కృష్ణ మార్గదర్శకత్వంలో చేసిన పరిశోధనకు ఈ పిహెచ్‌డి పట్టాను యూనివర్సిటీ జారీ చేసిందన్నారు. ఐతమ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఇప్పిలి జయ జెఎన్‌టియు కాకినాడ యూనివర్సిటీ ద్వారా పిహెచ్‌డి పట్టాను పొందడంపై ఈయనతో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, అకాడెమీ డీన్ డాక్టర్ డి.శ్రీరాములు, హెచ్‌ఒడి డాక్టర్ వి.అశోక్ కుమార్ అభినందనలు తెలిపారు.


ఎమ్మెల్యేకు ఆహ్వానాన్ని అందజేస్తున్న ఎంఇఒ, ఉపాధ్యాయులు

14న పేరెంట్స్, టీచర్స్ సమావేశం

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల్లో ఈ నెల 14న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావును ఆహ్వానించినట్టు ఎంఇఒ-2 బి.లావణ్య గురువారం తెలిపారు. ఈ సమావేశంలో పిల్లల విద్యకు తల్లిదండ్రుల సహకారం, ప్రతిరోజు విద్యార్థులను పాఠశాలకు పంపడం, విద్యార్థుల్లో క్రమశిక్షణ అవగాహన పెంచడం, పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రుల కమిటీ బాధ్యత, పాఠశాల పరిశుభ్రత సరిగ్గా నిర్వహించడం, విద్యా ప్రమాణాల అభివృద్ధి, విద్యార్థుల పరీక్షల ప్రోగ్రెస్ కార్డులు తల్లిదండ్రులకు అందజేయడం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా నిర్వహించడం వంటివి వాటిపై చర్చించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జేసీఐ హెచ్‌ఎం జగన్నాధరావు, ఎంఐఎస్ విజయ్, సిఆర్‌పి యు.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

పలాస : గృహ నిర్మాణ లబ్ధిదారులతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టి ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు హౌసింగ్ అధికారులకు ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయంలో అర్బన్ హౌసింగ్ అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంత శాతం ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు, ఏయే దశల్లో ఉన్నాయి తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఏడాది మార్చి 31న నాటికి పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

పోలాకి: జగనన్న గృహ కల్పన ద్వారా మంజూరైన ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎఇ శ్రీకాంత్ సూచించారు. స్థానిక గృహ నిర్మాణ కార్యాలయంలో వర్క్ ఇన్స్పెక్టర్లతో గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 2,289 ఇళ్లు మంజూరు కాగా, 1,576 పూర్తి చేశారని అన్నారు. మిగిలిన 713 ఇళ్లు వివిధ దశల్లో పెండింగ్ ఉన్నాయని తెలిపారు. వాటిని లబ్ధిదారులు మాట్లాడి పూర్తి చేయించాలని ఆదేశించారు.

డిసెంబరు 4న ప్రజా హక్కుల ర్యాలీ

పలాస : విజయవాడలో డిసెంబరు 4న ప్రజా హక్కుల ర్యాలీ నిర్వహిస్తున్నట్టు పొలిట్‌బ్యూరో సభ్యులు శంకర్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బుగతా బంగార్రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు కిరణ్ తెలిపారు. పలాస జీడి కష్యూ అసోసియేషన్ కార్యాలయంలో జిల్లాస్థాయి కార్యకర్తలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. సూపర్ సిక్స్‌లతో పాటు ప్రజల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, లేకుంటే ప్రజలు ఎదురు తిరిగే సమయం ఆసన్నమైందని హెచ్చరించారు. ముందుగా రష్యాలో విజయవంతమైన అక్టోబరు సోషలిస్టు విప్లవ ఉద్యమంలో అమరులైన వారందరికీ, అమరుడు సాయిబాబాకు నివాళులర్పించారు. సమావేశంలో మద్దిల మల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు, మద్దిల రామారావు, కుత్తుం దుష్యంతరావు, దున్న శ్రీనివాస్, పి.కామేశ్వరరావు, అప్పారావు, జగదీష్, నాగేశ్వరరావు, దాలమ్మ పాల్గొన్నారు.

సూర్యఘర్‌తో విద్యుత్ బిల్లు ఆదా

ప్రజాశక్తి- ఆమదాలవలస

ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం ద్వారా విద్యుత్ బిల్లు ఆదా అవుతుందని, ప్రతిఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంలో భాగంగా ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవడం వలన విద్యుత్ బిల్లు ఆదా అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వాలు తక్కువ వడ్డీకే బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నాయని వివరించారు. ఆసక్తిగల గృహ యజమానులు సోలార్ సిస్టం ఏర్పాటు చేసుకునేటకు www.pmsuryghar.gov.in/Apepdcl వెబ్‌సైట్‌లో లాగిన్ కావాలన్నారు. సచివాలయాల వార్డు ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఎమినిటీ, అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు లబ్ధిదారుల డేటా సేకరించి ఎలక్ట్రికల్ ఏఇ లేదా మున్సిపల్ కమిషనర్‌కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏఇ జి.రామారావు, సచివాలయ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయశాఖ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి- సోంపేట

నాలుగు మండలాల వ్యవసాయ శాఖ సిబ్బందికి గురువారం సోంపేటలో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఎడిఎ జగన్మోహనరావు సిబ్బంది పనితీరు, నైపుణ్యం పెంపొందించుటపై శిక్షణ ఇచ్చారు. ఆమదాలవలసకు చెందిన శాస్త్రవేత్త కిరణ్ కుమార్ ఆరుతడి పంటల సాగుపై అవగాహన కల్పించారు. అలాగే వరి పీడ పీడల యాజమాన్యంపై పలు సూచనలు అందజేశారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా కో-ఆర్డినేటర్ రేవతి ప్రకృతి వ్యవసాయ విస్తరణపై అవగాహన కల్పించారు. జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరావు వ్యవసాయశాఖ ద్వారా అందజేస్తున్న పలు పథకాలను వివరించారు. ఉద్యానవన శాఖ అధికారి మాధవీలత ఉద్యానవన శాఖ ద్వారా అందిస్తున్న సేవలపై మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు బి.నరసింహమూర్తి, ధనంజయం, బి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే కూన రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం మండలంలోని చీమలవలసలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులు రూ.73 లక్షలతో సిసి రహదారులు, కాలువల పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ సనపల చెల్లం నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు మౌళిక సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని, గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం ప్రకటనలకే పరిమితమైందన్నారు. జగన్మోహన్ రెడ్డి సిఎంగా ఉన్న సమయంలో పెంచిన రూ.వెయ్యి పింఛను లబ్ధిదారులకు ఇచ్చేసరికి ఐదేళ్లు పట్టిందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఒకేసారి రూ.వెయ్యి పింఛను

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

పెంచి ఎరియర్స్‌తో సహా చెల్లించిన ఘనత సిఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. విద్యార్థులకు రూ.3,600 కోట్లు ఫీజు రియంబర్స్ మెంట్ డబ్బులు ఇవ్వకుండా జగన్మోహన్ రెడ్డి ఇంటికి వెళ్లిపోయాడని, ఆ డబ్బులను కూడా తొందరలోనే టిడిపి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం వైసిపి పరిపాలించిన ఐదేళ్లలో నియోజకవర్గ అభివృద్ధిని మరచి కల్లబొల్లి కబుర్లతో కాలక్షేపం చేశారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలో చీమల వలస గ్రామానికి అభివృద్ధి పనులకు రూ.కోటి మంజూరు చేశానని తెలిపారు. జల జీవన్ మిషన్ పథకం ద్వారా నాగావళి నది నుంచి ప్రతి ఇంటికి తాగునీటి కొళాయిలు ఇచ్చే బాధ్యత తనదేనన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రోణంకి వెంకటరావు, పంచాయతీ రాజ్ డిఇఇ చంద్రశేఖర్, మండల ఇంజనీరింగ్ అధికారి అరుణకుమారి, ఎపిఒ ఎస్.లక్ష్మీనరసమ్మ, టిడిపి నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, సనపల ఢిల్లేశ్వరరావు, నూక రాజు, బొడ్డేపల్లి గౌరీపతి, అన్నెపు భాస్కరరావు, గొండు రమణ, ఎండ అప్పలనాయుడు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : ర్యాలీని ప్రారంభిస్తున్న కళ్యాణ్‌బాబు

కేన్సర్‌పై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

కేన్సర్ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆహారపు అలవాట్లు మార్చుకుని ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని డిసిహెచ్ఎస్ డాక్టర్ ఎన్.కళ్యాణ్‌బాబు అన్నారు. గురువారం కేన్సర్ వ్యాధిపై చేపట్టిన అవగహన ర్యాలీని డిఎంహెచ్ఒ కార్యాలయం ఆవరణలో జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేన్సర్ వ్యాధి నిర్ధారణపై నిర్లక్ష్యం తగదని, దీనివలన ప్రాణాపాయ స్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రజలు తమ అలవాట్లు మార్చుకోవాలన్నారు. జంకు ఫుడ్ వాడకం, ప్లాస్టిక్ వినియోగం కేన్సర్ కారకాలుగా గుర్తించడం జరిగిందన్నారు. అదనపు డిఎంహెచ్ఒ డాక్టర్ టి.శ్రీకాంత్, ఎన్‌సిడిసి ప్రోగ్రాం అధికారి డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేన్సర్ నిర్ధారణ పరీక్షలు పెద్దఎత్తున సాగుతున్నాయని, ప్రతి ఇంటికి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వచ్చి కేన్సర్ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. 18ఏళ్లు పైబడిన ప్రతిఒక్కరూ కేన్సర్ పరీక్షలు చేయించు కోవాలన్నారు. పొగాకు, మద్యపానం, ఊబకాయం, ఆహారపు అలవాట్లు, ఇన్‌ఫెక్షన్ల వలన కేన్సర్ వచ్చే అవకాశాలున్నాయన్నారు. డిపిఎంఒ డాక్టర్ జి.వి.లక్ష్మి, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ డాక్టర్ ప్రకాష్, ఎపి డిమోలజిస్ట్ డాక్టర్ సుజాత, మెడికల్ ఆఫీసర్లు విజయ్ శేఖర్, హరినాయుడు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: 18 సంవత్సరాలు దాటిన ప్రతిఒక్కరూ కేన్సర్ పరీక్షలు చేయించుకోవాలని సిహెచ్ఒ చంద్రశేఖర్ అన్నారు. జాతీయ కేన్సర్ అవగాహనా దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని దంత మండల పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ప్రధానోపాధ్యాయుడు గొండు నారాయణరావు అధ్యక్షతన వైద్య, సచివాలయ సిబ్బంది గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఇంటింటికీ వచ్చి ఉచితంగా కేన్సర్ పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. కేన్సర్‌కు ప్రధాన కారణమైన పొగాకు ఉత్పత్తులను ఎక్కువగా ఉపయోగించడమేనని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి : ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

వజ్రపుకొత్తూరు అవగాహనతోనే కేన్సర్‌పై విజయం సాధించగలమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వాహిని ప్రియాంక అన్నారు. గోవిందపురంలో వైద్య సిబ్బంది కేన్సర్ నియంత్రణపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ వినయ్‌కుమార్, సిబ్బంది సన్యాసిరాజు, బమ్మిడి తేజ్యం, మంగమ్మ, ప్రసాద్, తేజా లలిత పాల్గొన్నారు.

మెళియాపుట్టి : మండలంలోని చాపర పిహెచ్‌సిలో కేన్సర్ నియంత్రణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యులు హేమంత్‌లక్ష్మి, పావని, గ్రీష్మ, అలేఖ్య, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్లను అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్

మహిళలకు ఆర్థికంగా చేయూత

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

మహిళలకు ఆర్థికంగా చేయూతనందించడంతో పాటు ప్రతి ఇంటిలో వెలుగులు నింపేందుకు కూటమి ప్రభుత్వం దీపం పథకానికి శ్రీకారం చుట్టి అమలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని దమ్మలవీధిలో దీపం పథకంలో భాగంగా గ్యాస్ సిలండర్లను ఎమ్మెల్యే శంకర్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలులో భాగంగా ఇచ్చిన హామీ మేరకు దీపం-2 పథకాన్ని ప్రారంభించామన్నారు. దీపం-2 పథకం ద్వారా అర్హత ఉన్న ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలండర్లు ఉచితంగా ఇస్తారన్నారు. అర్హులైన వారందరికీ ఉచిత గ్యాస్ సిలండర్ లబ్ధి చేకూరుతుందన్నారు. గ్యాస్ బుక్ చేసుకుని డెలివరీ సమయంలో సిలిండర్ ధరను చెల్లిస్తే ఆ సొమ్మును 48 గంటల్లోగా తిరిగి వారి బ్యాంకు ఖాతాకు ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

బిబిఎన్ అధ్యక్షులుగా లక్ష్మీకాంత్

శ్రీకాకుళం అర్బన్: వ్యాపారంలో ఉన్నతంగా రాణించేందుకు నిజాయితీ, మెళకువలు ఎంతో అవసరమని భారత్ బిజినెస్ నెట్‌వర్క్ (బిబిఎన్) వ్యవస్థాపకులు కాకర్ల శ్రీధర్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో భారత్ బిజినెస్ నెట్‌వర్క్ సంస్థ నూతన కార్యవర్గం గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డాక్టర్ లక్ష్మీకాంత్ చిలుకు, ఉపాధ్యక్షులుగా ఉత్తమ్ కుమార్, సెక్రటరీగా ప్రమోద్ కుమార్‌లను నియమించారు. వ్యవస్థాపకులు విష్ణమొలకల రాధాకృష్ణ మాట్లాడుతూ సంస్థ ద్వారా సభ్యులు తమ వ్యాపారాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలో సూచించారు. బిబిఎన్ అశోక, కమల్, సభ్యులు దూసి సంతోష్ పాల్గొన్నారు.

వడ్డీతో సహా బిల్లుల చెల్లింపు

టిడిపి జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

2014-19 మధ్య కాలంలో చేపట్టిన నీరు-చెట్టు, ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనుల బిల్లులను గత ప్రభుత్వం నిలిపివేసిందని, ఆ బిల్లులను 12 శాతం వడ్డీతో కలిపి కూటమి ప్రభుత్వం చెల్లిస్తుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ తెలిపారు. నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదు నెలల పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చి కార్మికులకు బాసటగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు. మూలపేట పోర్టు పనులు విజయవంతంగా ముందుకు సాగుతున్నాయని, మరోవైపు విమానాశ్రయం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగించి ప్రజలను కష్టాల పాల్జేశారని, వాటిని సరిదిద్ది తిరిగి పాలనను గాడిలో పెట్టడానికి సమయం పడుతోందన్నారు. గత ఐదేళ్లుగా గుంతలమయమైన రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం సాగుతోందన్నారు. శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డును మంత్రిగా పనిచేసిన ధర్మాన ప్రసాదరావు, స్పీకర్‌గా చేసిన తమ్మినేని సీతారాం పూర్తిగా విస్మరించారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చిన కొద్ది నెలల్లోనే ఎమ్మెల్యే గొండు శంకర్, కూన రవికుమార్ ఆ పనులను పూర్తి చేస్తున్నారని చెప్పారు. ఐదేళ్లలో ఏమీ చేయలేని వైసిపి నాయకులు ఇప్పుడు కూటమి ప్రభుత్వం, నాయకులపై బురద జల్లేందుకు తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

సురక్షిత తాగునీరుకే ప్రాధాన్యత

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్

శ్రీకాకుళం అర్బన్: జల జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి గ్రామీణ గృహానికి సురక్షిత తాగునీరు ప్రాధాన్యతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. మండలం కిష్టప్ప పేటలో జల జీవన్ మిషన్ ద్వారా జరుగుతున్న పనులను ఎమ్మెల్యే శంకర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సురక్షిత మంచినీరు అందించాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జలజీవన్ మిషన్ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నాయన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికి కొళాయి కనెక్షన్‌ను ఇవ్వడం జరుగుతోందన్నారు. జలజీవన్ మిషన్ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు అనుబంధ శాఖలన్నీ సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. ప్రతి గృహానికి మంచినీటి కొళాయిని ఏర్పాటు చేసి సురక్షిత మంచినీటిని అందించి తద్వారా ప్రజారోగ్య పరిరక్షణకు పాటు పడాలన్నారు. అలాగే నీరు వృథా కాకుండా సంరక్షించి భావితరాలకు నీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. పథకంలో భాగంగా వేస్తున్న పైప్‌లైన్లను, కాలువలను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

కవిటి: మండలంలోని 11 కెవి భైరిపురం ఫీడర్‌లో చెట్లు కొమ్మలు తొలగింపు కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఇఇ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా 11కెవి భైరిపురం ఫీడర్‌లోని డి.జి.పుట్టుగ, నెలవంక, కపాసుకుద్ది పంచాయతీల పరిధిలోని గ్రామాలకు, వ్యవసాయ సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని అన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మందస: మండలంలోని హరిపురం పరిసర ప్రాంతాల్లోని శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 11 కెవి ఉద్దానం ఫీడర్, 11 కెవి బాతుపురం లైన్‌లో మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగిస్తున్నామని, ఈ సందర్భంగా విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని విద్యుత్‌శాఖ ఎఇ జి.యోగేశ్వరరావు ప్రకటనలో తెలిపారు. మండలంలోని బహడపల్లి, నారాయణపురం, బిడిమి, రట్టి, మకరాజోళ, సువర్ణపురం, చిన్నకోస్త, పెద్దకోస్త, తల్లిగురంటి గ్రామాల వినియోగదారులు సిబ్బందికి సహకరించాలన్నారు.

పొందూరు: మండలంలోని లోలుగు ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్‌శాఖ ఇఇ పైడి యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలో మరమ్మతులు, చెట్టు కొమ్మలు తొలగింపు పనుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి మద్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారుల గమనించి తమకు సహకరించాలని కోరారు.

'కెపి స్పందన' ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

మండలంలోని బడేకుప్పన్నపేటలోని కెపి స్పందన ఫౌండేషన్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఎస్.కోట, సీతమ్మపేటకు చెందిన రొంగళి శివాజీలకు హనుమంతు వెంకటరావు, గీతావాణి దంపతులు రూ.20 వేలు విలువ చేసే మొదటి సంవత్సర ఎంబిబిఎస్ రిఫరెన్స్ పుస్తకాలను, ఇతర విద్యా పరికరాల కొనుగోలుకు రూ.5వేలు గురువారం రిమ్స్‌కు వెళ్లి అందజేశారు. కోర్సు పూర్తయ్యే వరకు పుస్తకాలు అందజేస్తామని, డాక్టర్‌గా పేదవారికి సేవ చేయాలని ఆకాంక్షించారు. అలాగే జలుమూరు మండలం చల్లవానిపేటకు చెందిన చల్ల త్రినాథ్‌కు నెలకు సరిపడా 25 కిలోల బియ్యం, 35 రకాల నిత్యావసర వస్తువులు, వైద్య ఖర్చులకు రూ.2 వేలు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు షణ్ముఖరావు, నరసాపురం సర్పంచ్ దుక్కభూషణరెడ్డి, సిమ్మన్న, ఎన్.సింహాచలం, శ్రీను పాల్గొన్నారు.

భగత్‌సింగ్...

కొత్తూరు : మండలంలోని రామకృష్ణాపురానికి చెందిన చింతాడ లక్ష్మి కేన్సర్‌తో బాధపడుతూ విశాఖలో చికిత్స పొందుతుంది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు గురువారం పరామర్శించి రూ.20 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బండారు రవి కుమార్, టిడిపి నాయకులు అగముడి మాధవరావు, సభ్యులు ఎస్.హరి, కె.పోలినాయుడు, పి.కేశవ్, రవి పాల్గొన్నారు.

'దువ్వాడ' అనుచిత వ్యాఖ్యలు తగవు

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

కింజరాపు కుటుంబంపై ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని మాజీ వైస్ ఎంపిపి సూరాడ భీమారావు, మాజీ సర్పంచ్ ప్రతినిధి పరపటి రాజశేఖరరెడ్డి అన్నారు. ఈ మేరకు మేఘవరంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం మేఘవరంలో 2014-2019 మధ్య ఈనాడు సంస్థల సౌజన్యంతో హుదూత్ తుపాను ఇళ్లు నిర్మించి పేదలకు అందించిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. అప్పట్లో నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేపట్టలేదని అన్నారు. వైసిపి హయాంలో ఆఖరి ఏడాది అప్పటి కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారన్నారు. బుధవారం కలెక్టర్‌కు మంత్రి అచ్చెన్నాయుడుపై ఫిర్యాదు చేయడం సరికాదన్నారు. 40 ఏళ్లకు పైగా కింజరాపు కుటుంబం ప్రజల పక్షాన ప్రజాక్షేత్రంలో నిలిచిన చరిత్ర ఉందని అన్నారు. వాస్తవాలు ప్రజలకు తెలుసని అన్నారు. కార్యక్రమంలో మత్స్యకార నాయకులు సురాడ ధనరాజు, మండల తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి దీర్ఘాశి, జయరామ్‌రెడ్డి, తెలుగు యువత ఉపాధ్యక్షులు సూరాడా రాయుడు, దీర్ఘాశి పోతయ్య, పరపటి వినోద్ కుమార్ నందుపల్లి రామారావు, వంక సోమేశ్వరరావు, మేరుగు నూకయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భీమారావు, రాజశేఖర్‌రెడ్డి

వ్యక్తికి గాయాలు

టెక్కలి రూరల్ : పట్టణంలోని చాకలివీధి మలుపు వద్ద గురువారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో వ్యక్తికి గాయాలయ్యాయి. మండలంలోని గోపీనాథపురానికి చెందిన బెండి ఆనంద్ తన స్కూటీపై మెయిన్ రోడ్ చాకలి వీధిలో మలుపు తిరుగుతున్నారు. శంబాన వీధికి చెందిన అశోక్, నితిన్ బైక్‌పై వేగంగా వచ్చి ఆనంద్ బైక్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఆనంద్ కాలు విరిగిపోయింది. వెంటనే స్థానికులు 108లో టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'సొండిల' సంఘం అధ్యక్షునిగా రామారావు

ప్రజాశక్తి- కవిటి

రామారావు

కవిటి పంచాయతీ సొండిల సంక్షేమ కార్యనిర్వక కమిటీ ఎన్నిక చింతామణి ఆలయ ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. సొండిల శాశ్వత గౌరవాధ్యక్షుడు మొగిలిపురి సింహాచలపతి ఆధ్వర్యాన నిర్వహించిన ఈ ఎన్నికల్లో కార్యనిర్వా కమిటీ అధ్యక్షునిగా పాండవ రామారావు, ఉపాధ్యక్షునిగా మొగిలిపురి నాగేశ్వరరావు, కార్యదర్శిగా మొగిలిపురి రామకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా పాండవ తారకేశ్వరరావు, కోశాధికారిగా మొగలికిపురి ఢిల్లీశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కదంబాల ప్రశాంత్, కన్వీనర్‌గా మొగిలిపురి సీతారాం, కార్యనిర్వహక కమిటీ సభ్యులుగా రత్నాల బలరామ్మూర్తి, కదంబాల శశిధర్, తులాల సుధ, బంగారు ధనుంజయ తదితరులు ఎన్నికయ్యారు.

బకాయి వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి- నరసన్నపేట

గత ప్రభుత్వం బేవరేజెస్ కార్పొరేషన్ అవుట్ సోర్సింగ్ పనిచేశామని, కూటమి ప్రభుత్వం నూతన పాలసీ తీసుకురావడంతో ఉద్యోగాలు కోల్పోయామని, నాలుగు బకాయి చెల్లించలేదని ఎఐటియుసి నాయుకులు కొన్న శ్రీనివాసరావు, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షులు బి.సంతోష్ అన్నారు. బకాయి వేతనాలు చెల్లించి, ఉద్యోగానికి భరోసా కల్పించాలని కోరుతూ నరసన్నపేటలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కష్టపడి పనిచేశామని అన్నారు. అలాంటి తమకు ఉద్యోగాలు లేకుండా చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా వైన్స్ షాప్ సూపర్‌వైజర్ అండ్ హెల్పర్స్ యూనియన్ నియోజకవర్గ నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షునిగా పి.వాసుదేవరావు, కార్యదర్శిగా టి. తిరుమల రావు, ఉపాధ్యక్షునిగా జి.రాజారావు, కె.రాజశేఖర్, సహాయ కార్యదర్శులుగా వై.రామారావు, కె.క్రాంతికుమార్, కోశాధికారిగా బి.వెంకటరమణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు

బెల్ట్ షాపులను ఉపేక్షించం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

గ్రామాల్లో బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తే ఉపేక్షించేది లేదని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు హెచ్చరించారు. మండలంలోని నువ్వలరేవు, మంచినీళ్లపేట, పల్లిసారథి గ్రామాల్లోని గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నాయకులతో, పెద్దలతో మాట్లాడుతూ బెల్ట్‌షాపులను గ్రామాల్లో ఏర్పాటు చేయకుండా చూడాలన్నారు. గ్రామాభివృద్ధి పేరుతో నిధుల సేకరణకు బెల్ట్‌షాప్ వేలం పాట పెడుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇటువంటి వేలం పాటలు నిర్వహిస్తే అందులో పాల్గొన్న ప్రతిఒక్కరిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆరోగ్య సంరక్షణలో భేష్

ఆమదాలవలస: ఆరోగ్య సంరక్షణలో నాణ్యతా ప్రమాణాలను నిర్ధారించడానికి జాతీయస్థాయి నుంచి ఇద్దరు పర్యవేక్షకులు పట్టణంలోని మోణింగి వారి వీధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఆరోగ్య సంరక్షణలో శతశాతం ప్రమాణాలను పాటిస్తున్నట్లు బృందం నిర్ధారించి సర్టిఫికేట్‌ను జారీ చేసినట్లు పిహెచ్‌సి వైద్యులు సురేష్ తెలిపారు. నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్స్ పర్ పబ్లిక్ హెల్త్ ఫెసిలిటీస్ నిర్ధారించడం కోసం అక్టోబర్ 24, 25 తేదీల్లో జాతీయస్థాయి నుంచి ఇద్దరు పర్యవేక్షకులు పిహెచ్‌సిని సందర్శించినట్టు తెలిపారు. పర్యవేక్షకులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని 12 విభాగాలను పరిశీలించి ఆరోగ్య సంరక్షణలో నాణ్యతా ప్రమాణాలు పాటించటంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అత్యుత్తమమైనదిగా గుర్తించి 91.64 శాతం ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేశారని తెలిపారు. జిల్లాలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నామని తెలిపారు. పిహెచ్‌సిలో వివిధ విభాగాల సిబ్బంది సమిష్టి కృషితో ఈ అవార్డును సాధించామన్నారు. ఈ అవార్డు తమపై మరింత బాధ్యతను పెంచిందని వైద్యాధికారి సురేష్ తెలిపారు.

గ్రామసభలో మాట్లాడుతున్న తహశీల్దార్ జోగారావు

సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

లావేరు : మండలంలోని గతంలో జరిగిన భూముల రీ సర్వే సమస్యలపై గ్రామసభల్లో 18 రెవెన్యూ గ్రామాల పరిధిలో 733 వినతిపత్రాలు వచ్చినట్లు తహశీల్దార్ ఎన్ని జోగారావు తెలిపారు. గురువారం మండలంలోని పోతయ్యవలసలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. రీ సర్వే భూ సమస్యలపై రైతులు, భూ యజమానుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూములపై వచ్చిన వివిధ రకాల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించ బడుతుందన్నారు. పోతయ్యవలసలో 30 వినతిపత్రాలు వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో రీ సర్వే డిటి ఎన్.తిరుపతిరావు, మండల సర్వేయర్ బల్లాడ శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొంపెల్ల లక్మణరావు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విస్తృతంగా టిడిపి సభ్యత్వం

ప్రజాశక్తి- మెళియాపుట్టి

విస్తృతంగా టిడిపి సభ్యత్వాలను నిర్వహిస్తున్నామని మాజీ ఎంపిపి సలాన మోహనరావు, టిడిపి మండల మాజీ అధ్యక్షులు అధ్యక్షులు అనపాన రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని జోడూరు, పట్టుపురం, చాపర, వసుంధర, మెయాపుట్టి తదితర గ్రామాల్లో గురువారం టిడిపి సభ్యత్వ నమోదును నిర్వహించారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు బసవ పరమేశ్వర్‌రెడ్డి, ఎంపిటిసిలు నంబాల వెంకటరావు, దారపు దామోదరరావు, పడాల శ్రీను, మజ్జి పోలినాయుడు, తేజారావు పాల్గొన్నారు.